# శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం, వెల్జాల్ గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దోపిడీ దోరల అన్యాయాలకు ఎదిరించి ప్రజల స్వాభిమానాన్ని కాపాడిన అజేయ వీరుడు పాపన్న గౌడ్ అని,అణగారిన వర్గాల హక్కుల కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడని కొనియాడుతూ, గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని స్వతంత్ర పాలనను స్థాపించిన ధీరుడు అని పేర్కొంటూ,అలాంటి మహానుభావుల పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సదానందం గౌడ్, గౌడ సంఘం బాలకుమార్ గౌడ్,విష్ణు గౌడ్,రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎస్ఐ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కేంద్రం

**తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఐ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్థానిక ఎస్సై శేఖర్ గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల యువతకు పోటీ పరీక్షల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ శిక్షణ తరగతులను ఉద్దేశించి.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణను పూర్తిగా ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలుపుతూ,ఉచిత శిక్షణ కేంద్రాలు గ్రామీణ యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ,సరైన మార్గదర్శకత్వం లేకపోవడం,ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారడం వల్లచాలా మంది తమ లక్ష్యాలను సాధించలేక వెనుకబడుతున్నారని, ముఖ్యంగా తలకొండపల్లి వంటి మండల కేంద్రంలోఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం ద్వారామారుమూల గ్రామాల నుండి వచ్చే ఆసక్తి ఉన్న యువతకు సులభంగా శిక్షణ అందే అవకాశం కలుగుతుందని,పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ,గ్రామాల సమీపంలోనే నాణ్యమైన కోచింగ్ అందించడం ద్వారా అనేక మంది యువతకు ఇది గొప్ప అవకాశంగా మారుతుందని తెలుపుతూ. యువతకు ముఖ్యంగా విద్య,ఉపాధి అందుబాటులో ఉండాలనేదే నా ముఖ్య ఉద్దేశ్యం అంటూ,ఈ కార్యక్రమాన్ని మొత్తం నియోజకవర్గం వ్యాప్తంగా విస్తరించిప్రతి మండలంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు, తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రారంభమైన ఈ రెండో ఉచిత శిక్షణ శిబిరం గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల యువతకు కొత్త ఆశలు నింపుతూ,ఉద్యోగ సాధనలో ఒక కీలక అడుగుగా మారాలి అని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శేఖర్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకుఇలాంటి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలుపుతూ,సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో ముందుకు సాగితే గ్రామీణ యువత కూడా పోలీస్ శాఖలో మంచి స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు,గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకొని ఖర్చుతో కూడిన శిక్షణ తరగతులు ఉచితంగా అందించడం గొప్ప విషయమని,నిరుపేద విద్యార్థులకు గొప్ప అవకాశమని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ సుంకిరెడ్డి సేవలకు అభినందనలు తెలిపారు,శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఆర్థిక సమస్యల కారణంగా కోచింగ్ పొందలేకపోయిన తమలాంటి వారికి ఈ ఉచిత శిక్షణ కేంద్రం ఒక గొప్ప అవకాశంగా మారిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధిస్తామని నమ్మకం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలోస్థానిక ఎస్సై శేఖర్ తో పాటు,విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వనాథ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ లు నూనె





రాఘవేందర్ యాదవ్,రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ యాదయ్య,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, శ్రీరాములు,స్థానిక నాయకులు రాంరెడ్డి విజయ్, కిషన్, యాదయ్య,భరత్ రెడ్డి,కాకి శివ,హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నడిపించాలి

**విగ్రహాశీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**





తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రలో పాఠ్యపుస్తకాల్లో పెట్టి భవిష్యత్ తరాలకు వివరించాలని సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అనంతరం గౌడ సంఘం భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో,పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాములు, మరియు ఆమంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సి వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ .అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, అంబాజీ, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి,రమేష్ యాదవ్, సత్యనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ నాయకులు అశోక్ బాబు వెంకటరెడ్డి, యూసుఫ్, రాజు, పులిజాల విష్ణు, లింగం యాదవ్,సాయి కుమార్ గౌడ్, ప్రకాష్ గౌడ్,నరేందర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన ఎదకుట్ల వెంకటయ్యఅ దేవిధంగా వడ్డే శాంతయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అన్నప్ రెడ్డి రుక్మా రెడ్డి ఉప సర్పంచ్ మద్దూరు జంగయ్య. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ వార్డ్ మెంబర్లు ఎర్రజయని మహేష్ బొడ్డుపల్లి నిరంజన్ కర్రల ఇద్దయ్య, అత్తేళ్ల అయ్యన్న, తేనేటి ప్రభాకర్ రెడ్డి, వడ్డే కృష్ణయ్య, కొమ్ము తిరుపతి, పిల్లల యాదయ్య, బండారి వెంకటేష్, పెద్దపులని బాలస్వామి, తుప్పల వెంకటయ్య, పందెం మాధవరెడ్డి, పెద్దపులని జంగయ్య, గొల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కీ.శే. భాస్కర్ రెడ్డి మరణం విషాదకరం



**కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

చారకొండ మండలం,గోకారం గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే. అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా కీ.శే. భాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోకుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి కొండల్,పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య,చిట్టడి ఎల్లయ్య,రాములు,బడగోని శివ, బడగోని బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో బాధితునికి 400000 లక్షల ఎల్ ఓ సి అందజేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన నూతన గంటి సంపత్ తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స వైద్యం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ భారత్ గౌడ్ నీ సంప్రదించగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి నీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడంతో వెంటనే స్పందించి 400000 లక్షల ఎల్ వో సి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ , నూతన గంటి కుమార్, రమేష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**విగ్రహా ఆవిష్కరణ లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,జైపాల్ యాదవ్ ,ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,తో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్దార్ పాపన్న చేసిన సేవలు మరువలేనివి అని సమాజంలో ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, వెల్జాల్ సర్పంచ్ వారణాసి రాములమ్మ తలకొండపల్లి మాజీ ఎంపీపీ లు నిర్మల శ్రీశైలంగౌడ్ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ తలకొండపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు బత్తుల బాలకుమార్ గౌడ్ వివిధ గ్రామాల గౌడ సంఘం పెద్దలు మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

